సంపుటి :02 సంచిక :75 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people


శనివారం 03, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 26

గరిష్ఠం : 39

## సింగరేణిలో కారుణ్య నియామకాలు



- 21 మంది కార్మికుల వారసులకు కొలువులు
- నియామక పత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి
- రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికుల వారసులు

03



## దేవాదులను పూర్తి చేస్తాం

- రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌజ్ ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

05




## 11 గంటల నుంచే అనుమతి

- ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి నో
- ఆభరణాలు, ఫుల్ షర్ట్స్ ఉండొద్దు
- సీసీ కేంద్రాల పర్యవేక్షణలో పరీక్ష కేంద్రాలు
- నీట్ పరీక్ష పై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

04

## చెల్పూర్ వద్ద బస్ స్టేషన్

- రూ.5 కోట్లతో రెండు ఎకరాల్లో నిర్మాణం
- స్థలాన్ని పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే

03



# ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం దృష్టి

- సొంత పార్టీ శాసనసభ్యులతో సమీక్షలు
- నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై ఆరా

- 17 నెలల్లో ఎన్ని గ్రామాలు సందర్శించారు..?
- పార్టీ బలోపేతానికి ఏం చేస్తున్నారని ప్రశ్నలు..
- ఒక్కో ఎమ్మెల్యేతో విడివిడిగా ముప్పావుగంట భేటీ
- ఇప్పటికే మహబూబ్ నగర్ పార్లమెంటరీ సెగ్మెంట్ ఎమ్మెల్యేలతో సమావేశం పూర్తి

02



"సీఎం మాకు అందుబాటులోకి రావడం లేదు.. కనీసం సీఎం అపాయింట్‌మెంట్ కూడా దొరకడం లేదు.. ఇక మా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలకు ఎలా పరిష్కారం చూపాలి? అభివృద్ధి పనులకు నిధులు ఎలా రాబట్టుకోవాలి"

**అని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కొద్దిరోజులుగా సీఎం రేవంత్‌రెడ్డిపై అసంతృప్తిగా ఉన్నారు.**

వీరిలో కొందరు చాటుగా, మరికొందరు తమ అనుయాయులతో ఈ మాటలు అన్నట్లు సొంత పార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. ఇవన్నీ ఈనోటా ఆ నోటా సీఎం వరకు చేరాయి. దీంతో సీఎం మంచి పరిష్కార మార్గం ఆలోచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 64 మంది తమ పార్టీ ఎమ్మెల్యేలతో స్వయంగా భేటీ కావాలని నిర్ణయించారు. ఒక్కో ఎమ్మెల్యేతో కనీసం 45 నిమిషాల నుంచి గంట వరకు విడివిడిగా మాట్లాడాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఇప్పటికే మహబూబ్ నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోనే ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సలహాలు, సూచనలిచ్చారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## పత్తి కొనుగోళ్లలో రూ.3 వేల కోట్ల కుంభకోణం

- బ్రోకర్లు, ట్రేడర్ల ఖాతాలోకి సొమ్ము
- ఒక క్వింటాకు రూ.2 వేల వరకు దోపిడీ
- రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ నేతలు
- కుంభకోణంపై విచారణ జరపాల్సిందే..
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

02



## ఎర్ర చెరువే రైతుల కొంపముంచిందా!

04

- మహదేవపూర్ పీఏసీఎస్ వద్ద కల్లంపై విమర్శలు
- చెరువులో కల్లం ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నలు
- పీఏసీఎస్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమంటూ ఆరోపణలు



చెరువులోకి కలిసిపోయిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు

# రెండోరోజు ఏసీబీ విచారణకు హరిరాం

- కీలక అంశాలు బయటకు వచ్చినట్లు సమాచారం
- మరో మూడురోజుల పాటు ఏసీబీ కస్టడీలోనే నిందితుడు
- ఇప్పటికే రూ.13 కోట్ల మేర ఆదాయానికి మించిన ఆస్తులు గుర్తింపు



అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మాజీ గజ్వేల్ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) హరిరామ్ అరెస్టైన విషయం తెలిసిందే. ఏసీబీ అధికారులు రెండో రోజు శనివారమూ ఆయన్ను హైదరాబాద్లోని ఏసీబీ కార్యాలయంలో విచారించారు. తొలిరోజు శుక్రవారం ఏసీబీ అధికారులకు హరిరాం సరిగా సహకరించకపోవడంతో రెండోరోజు మళ్లీ విచారించినట్లు సమాచారం. హరిరాంను ఐదు రోజుల పాటు ఏసీబీ కోర్టు ఏసీబీ అధికారుల కస్టడీకి అప్పగించింది. అంటే.. మరో మూడురోజులు హరిరాం ఏసీబీ కస్టడీలోనే ఉండనున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏసీబీ హరిరాంకు చెందిన సుమారు రూ.13 కోట్ల మేర ఆదాయానికి మించిన ఆస్తుల్ని ఏసీబీ గుర్తించింది.

# మొగుళ్ళపల్లి పీఎస్ కు ఇద్దరు కానిస్టేబుళ్లు

అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్ : పోలీసు సాధారణ బదిలీల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో 63 మంది పోలీసు సిబ్బందిని ఎస్పీ కిరణ్ ఖరే బదిలీ చేశారు. ఒకే పోలీస్ స్టేషన్లో ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బదిలీ కాగా ఇందులో చిట్యాల సర్కిల్ పరిధిలో 14 మంది పోలీసులు బదిలీ అయ్యారు. వీరిలో చిట్యాల పోలీస్ స్టేషన్ నుండి మహిళా కానిస్టేబుల్ కోమల, కానిస్టేబుల్ లింగయ్య మొగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం రిపోర్ట్ చేశారు



# పత్తి కొనుగోళ్ల లో రూ.3 వేల కోట్ల కుంభకోణం

- బ్రోకర్లు, ట్రేడర్ల ఖాతాలోకి సొమ్ము
- ఒక క్వింటాకు రూ.2 వేల వరకు దోపిడీ
- రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ నేతలు
- కుంభకోణంపై విచారణ జరపాల్సిందే..
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణలో కొనసాగుతున్న పత్తి కొనుగోళ్లలో రూ.3 వేల కోట్ల కుంభకోణం జరిగిందని, బ్రోకర్లు, ట్రేడర్ల ఖాతాలోకి ఆ సొమ్ము జమ అయిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వ్యవసాయ మార్కెట్లలో బ్రోకర్లతో దందా కొనసాగుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలంతా దీనిలో భాగస్వాములని ఆరోపించారు. వారంతా కలిసి పత్తి రైతులను ముంచుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు చివరికి ఆరుగాలం శ్రమించి, ప్రపంచానికి అన్నం పెట్టే రైతులను సైతం వదిలిపెట్టడం లేదని మండిపడ్డారు. మార్కెట్లో క్వింటా పత్తికి రూ.7,500 మద్దతు ధర ఉండగా, దళారులు కేవలం రూ.5 వేలకే బేరం పెట్టి.. రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికైనా స్పందించి పత్తి కొనుగోళ్లపై సమగ్ర విచారణ జరపాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో అక్టోబర్‌లోనే పత్తి సేకరణ జరిగేదని, కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని దుయ్యబట్టారు. బ్రోకర్లు, ట్రేడర్లు టీఆర్ నంబర్లతో అక్రమ ఖాతా లు సృష్టించి సీసీఐకి పత్తిని అమ్ముకున్నారని ఆరోపించారు. ఒ క్కో క్వింటాపై రూ.2 వేలు దోచుకున్నారని మండిపడ్డారు. కుట్రలో భాగంగానే కొనుగోళ్లను ఆలస్యంగా ప్రారంభించారన్నారు.


# పరామర్శ..



అక్షర దర్బార్ మొగుళ్ల పల్లి: మొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో నిరుపేద రైతు జన్నె సమ్మయ్య గత నెల 25న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీఎస్పీ జిల్లా నాయకుడు మంద రమేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమ్మయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మంద రమేష్ దూడపాక శ్రీకృష్ణ ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ మరియు ధర్మ సమాజ్ పార్టీ మొట్లపల్లి గ్రామ అధ్యక్షుడు జన్నె రాకేష్, జన్నె లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నజర్!

- సొంత పార్టీ శాసనసభ్యులతో ముఖ్యమంత్రి సమీక్షలు
- నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై ఆరా
- 17 నెలల్లో ఎన్ని గ్రామాలు సందర్శించారు..?
- పార్టీ బలోపేతానికి ఏం చేస్తున్నారని ప్రశ్నలు..
- ఒక్కో ఎమ్మెల్యేతో విడివిడిగా ముప్పావుగంట భేటీ
- ఇప్పటికే మహబూబ్ నగర్ పార్లమెంటరీ సెగ్మెంట్ ఎమ్మెల్యేలతో సమావేశం పూర్తి



'సీఎం మాకు అందుబాటులోకి రావడం లేదు.. కనీసం సీఎం అపాయింట్మెంట్ కూడా దొరకడం లేదు.. ఇక మా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలకు ఎలా పరిష్కారం చూపాలి? అభివృద్ధి పనులకు నిధులు ఎలా రాబట్టుకోవాలి' అని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కొద్దిరోజులుగా సీఎం రేవంత్రెడ్డిపై అసంతృప్తిగా ఉన్నారు. వీరిలో కొందరు చాటుగా, మరికొందరు తమ అనుయాయులతో ఈ మాటలు అన్నట్లు సొంత పార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. ఇవన్నీ ఈనోటా ఆ నోటా సీఎం వరకు చేరాయి. దీంతో సీఎం మంచి పరిష్కార మార్గం ఆలోచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 64 మంది తమ పార్టీ ఎమ్మెల్యేలతో స్వయంగా భేటీ కావాలని నిర్ణయించారు. ఒక్కో ఎమ్మెల్యేతో కనీసం 45 నిమిషాల నుంచి గంట వరకు విడివిడిగా మాట్లాడాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఇప్పటికే మహబూబ్నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోనే ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సలహాలు, సూచనలిచ్చారు.

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడివక్కడే అసంపూర్తిగా ఉన్నాయి. ఇవి కాక ప్రభుత్వం స్వయంగా కొన్ని మెగా అభివృద్ధి పనులు ఎత్తుకున్నది. ఇలాంటి సందర్భంలో వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే ఉత్సాహంతో సీఎం రేవంత్రెడ్డి కొత్త ప్రణాళికలకు శ్రీకారం చుట్టారు. తమ పార్టీ నుంచి గెలిచిన 64 మంది ఎమ్మెల్యేలతో స్వయంగా భేటీ కావాలని నిర్ణయించారు. ఆయా నియోజకవర్గాల్లోని సమస్యలను స్వయంగా ఎమ్మెల్యేలతో మాట్లాడి తెలుసుకుంటున్నారు. కొత్తగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై కూడా ఆరా తీస్తున్నారు. దీనిలో భాగంగానే గురువారం హైదరాబాద్లోని కమాండ్ కంట్రోల్ రూంలో మహబూబ్నగర్ పార్లమెంటరీ సెగ్మెంట్కు చెందిన ఎమ్మెల్యేలతో సీఎం భేటీ అయ్యారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, పర్ణిక, అనిరుధ్రెడ్డి, మధుసూదన్రెడ్డి, శ్రీహరి, శంకరయ్యతో విడివిడిగా మాట్లాడారు. ఒక్కొక్కరితో సుమారు గంట పాటు మాట్లాడారు. సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్ కూడా ఈ పార్లమెంటరీ సెగ్మెంట్లోనే ఉంది. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పైనా సీఎం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిసింది.

## - అక్కడికక్కడే సమస్యలకు పరిష్కారం..

సీఎం రేవంత్రెడ్డి ఎమ్మెల్యేలతో భేటీ అయి ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చిస్తున్నారు. అక్కడికక్కడే కొన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. సమావేశం తర్వాత సీఎంవో కార్యాలయం అధికారులతో ఒక్కో ఎమ్మెల్యే సమావేశమవుతున్నారు. తమ నియోజకవర్గ సమస్యలపై విపులంగా చర్చిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు నియోజకవర్గాల్లో ఏ మేరకు నెరవేరుతున్నాయి.. నియోజకవర్గంలో ముందు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పైనా సీఎం ఆరా తీస్తున్నారు. సీఎంవో కార్యాలయంలో సంబంధిత జిల్లాను చూసే అధికారి కూడా సమావేశంలో పాల్గొంటున్నారు.

## పనితీరుపైనా సమీక్ష..

అభివృద్ధి పనుల గురించి చర్చించిన తర్వాత ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం ప్రత్యేకంగా సమీక్షిస్తున్నట్లు తెలిసింది. గడప దాట కుండా, ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ఉంటున్న ఎమ్మెల్యేలను సీఎం తీవ్రంగానే మందలించనున్నట్లు తెలిసింది. తమ పనితీరు మెరుగుపరచుకోకపోతే పార్టీ చూస్తు ఊరుకోదని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు ఒక ఎమ్మెల్యేను ఇలాంటి ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. గడిచిన 17 నెలల్లో మీ నియోజకవర్గంలో ఎన్ని గ్రామాల్లో పర్యటించారు? రానున్న మూడేండ్ల కాలంలో తమ నియోజకవర్గానికి ఏం కావాలి ? ఎన్ని పాదయాత్రలు చేపట్టారు..? ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఏ మేరకు చేరువ చేస్తున్నారు..? నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎలాంటి కృషి చేస్తున్నారు..? అనే అంశాలపై ప్రత్యేకంగా ఆరా తీసినట్లు తెలిసింది. అంతేకాదు.. వారి సమాధానాలను పేపర్పై రాయించి మరి రికార్డు చేస్తున్నట్లు తెలిసింది. రెండు నెలల్లో 64 మంది ఎమ్మెల్యేలతో భేటీ కార్యక్రమం పూర్తి చేస్తారని సమాచారం.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్**

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు మండలంలోని కంటాయపాలెం గ్రామంలో అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎండీ. యాకుబ్ డిమాండ్ చేశారు. శనివారం అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో తొర్రూరు ఆర్డీవో, ఎంపీడీఓలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ.. కంటాయపాలెంలో నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు అర్హులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. లేని పక్షంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి మార్గ సాంబయ్య, బీఆర్ఎస్ సోషల్ మీడియా తొర్రూరు అధ్యక్షుడు



యర్రం రాజు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోసంగి భాస్కర్, సీపీఐ నాయకులు సందీప్, బీజేపి గ్రామ శాఖ కార్యదర్శి మహేష్, అవుల వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం


అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ ఉచిత క్రీడా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బుర్ర రఘు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14 ఏళ్లలోపు బాలా బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల యువతీ, యువకులు తమ పేరు నమోదు కోసం 7287920310 నెంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.



# సింగరేణిలో కారుణ్య నియామకాలు

- **21 మంది కార్మికుల వారసులకు కొలువులు**
- **నియామక పత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి**
- **రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికుల వారసులు**

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : సింగరేణి యాజమాన్యం కొత్తగా 21 మంది సింగరేణీయుల వారసులకు కొలువులు ఇచ్చింది. శనివారం ఈ మేరకు హైదరాబాద్లోని ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సింగరేణిని ఉద్యోగాల గనిగా మార్చాలని యాజమాన్యానికి పిలుపునిచ్చారు. సంస్థ పరిధిలో నియమ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఉదాసీనంగా వ్యవహరిస్తే ముున్ముందు ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. కారుణ్య నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరాయని, దీంతో తాము మానవతా దృక్పథంతో నిబంధనలను సడలించామని తెలిపారు. ఈ నిర్ణయంతో ముున్ముందు వందలాది మందికి కొలువులు లభిస్తాయని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని, ముున్ముందు సంస్థను శిఖరాగ్రాలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు పూర్తి పనిగంటలు పనిచేస్తూ కంపెనీని కాపాడుకోవాలని సూచించారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం లబ్ధిదారులకు వచ్చే నెల 2న ఆర్థిక సాయం మంజూరు పత్రాలను అందజేస్తామని భట్టి తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బలరాం, గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాలను అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# ఎక్సైజ్ దాడులు..

- **35 లీటర్ల గుడుంబా, 800 లీటర్ల చక్కెర పానకం బైక్ స్వాధీనం**

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధి నడికూడ మండలంలో కౌకొండ గ్రామంలో శనివారం పరకాల ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబా తయారు చేస్తున్న సున్నపు రాజేందర్  ను అరెస్ట్ చేసి అతడి ఇంటివద్ద నుండి గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన (800)లీటర్ల చక్కెర పానకంను ధ్వంసం చేసి (20) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు పరకాల శివారులో రూట్ వాచ్ నిర్వహించి రేగొండ మండలం రామన్నగూడెం నుండి పరకాలకు గుడుంబా రవాణా చేస్తున్న బైక్, (15) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు ఆజిమిరా శివపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టీ తాతాజీ తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలు సులోచన, జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, సమ్మయ్య,  విజయ్ కుమార్, దిలీప్, సత్తయ్యలు పాల్గొన్నవారు.



# చెల్పూర్ వద్ద బస్ స్టేషన్

- రూ.5 కోట్లతో రెండు ఎకరాల్లో నిర్మాణం
- స్థలాన్ని పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే



అక్షరదర్బార్, చెల్పూర్: గణపురం మండలం చెల్పూర్ వద్ద రూ.5 కోట్లతో ఆధునిక హంగులతో కూడిన ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెల్లడించారు. జెన్ కో అధికారులతో కలిసి శనివారం ఆయన చెల్పూర్ వద్ద ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో త్వరలోనే బస్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రయాణికులకు ఏడాదిలోపు చెల్పూర్ బస్ స్టేషన్ అందుబాటులోకి రానుందని సత్యనారాయణ రావు అన్నారు.

# పరకాల హెల్త్ సెంటర్లలో డీఎంహెచ్ఓ తనిఖీ

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య పరకాల పిపిపి యూనిట్, ఎన్సీడీ క్లినిక్, మెటర్నిటీ యూనిట్, సీహెచ్ లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలిక వ్యాధులైన హైపర్ టెన్షన్ , డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆస్పత్రులలో అందుతున్న సేవలను ఎన్సీడీ రీ స్క్రీనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరకాల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇత్తదారు అహ్మద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరకాల వైద్యాధికారి



డాక్టర్ దివ్య, పల్లె దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ అపర్ణ, సిస్టర్లు నాగమణి,వెంకటలక్ష్మి, సునీత, సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరులో రాజధాని ఏసీ బస్సులు ప్రారంభం

అక్షర దర్బార్,తొర్రూరు : తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన రెండు రాజధాని ఏసీ బస్సులను శనివారం తొర్రూరు బస్టాండ్ లో ఆర్టీసీ యాజమాన్యంతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టికెట్ తీసుకొని ప్రయాణికులతో కలిసి ఎమ్మెల్యే బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైటెక్ హంగులతో రూపొందించిన ప్రైవేట్ బస్సులకు దీటుగా ప్రయాణికుల సౌకర్యార్థం కోసం సురక్షితమైన ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఏసీ బస్సులను ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్  నాయకులు ఉన్నారు.



# ప్రజా సమస్యల గొంతుక పత్రికలు

**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పత్రికా దినోత్సవం (వరల్డ్ ప్రెస్ డే) జరుపుకుంటారని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా



ఆయన ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు నివాళులర్పించి, మాట్లాడారు. పాత్రికేయులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిజాయితీతో వార్తలు రాస్తారని అన్నారు. వివిధ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచడానికి పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా  పత్రికలు కీలక పాత్ర పోషించాయని ఇప్పుడు ఆ పాత్రను పత్రికలతో పాటు సోషల్ మీడియా కూడా పోషిస్తోందని అన్నారు. కరోనా కాలంలో పత్రికా రంగం బాగా దెబ్బతిన్నదని, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే పత్రికలు స్వతంత్రంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి**



అక్షర దర్బార్, శాయంపేట : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ లో నాలుగు నెలలు వివిధ రంగాల్లో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి, ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణకు మండల పరిధిలో సుమారు 50 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు సునీల్, శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి,మారేపల్లి రవీందర్, చిందం రవి, దుబాసికృష్ణమూర్తి, భాస్కర్, మారేపల్లి రాజు, కటయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# 11 గంటల నుంచే అనుమతి

- ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి నో
- ఆభరణాలు, ఫుల్ షర్ట్స్ ఉండొద్దు
- సీసీ కేంద్రాల పర్యవేక్షణలో పరీక్ష కేంద్రాలు
- నీట్ పరీక్ష పై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూజీ) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద 163 బీయన్ ఎస్ ఎస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ లోపల ఉన్న అన్ని జిరాక్స్ షాప్ లను మూసి వేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు, వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని, ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలని అన్నారు. ట్రాన్స్పరెంట్, పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ లో ఉన్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

అక్షయ దర్బార్ భూపాలపల్లి: భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 47 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 47,05,452 విలువైన చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందించారు అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అండగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- పర్యవేక్షించిన భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం: నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరే తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని డిగ్రీ కళాశాలలలో 240 మంది, జూనియర్ కళాశాలలో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న,పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



చెరువులోకి కలిసిపోయిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు

# ఎర్రచెరువే రైతుల కొంపముంచిందా!

- మహదేవపూర్ పీఏసీఎస్ వడ్ల కల్లంపై విమర్శలు
- చెరువులో కల్లం ఏర్పాటుచేయడమేంటని ప్రశ్నలు
- పీఏసీఎస్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమంటూ ఆరోపణలు
- సుమారు 50 లక్షలపైగా నష్టం వాటిల్లినట్లు సమాచారం
- పీఏసీఎస్ ఛైర్మన్,కార్యదర్శిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

అక్షర దర్బార్,కాటారంఃజయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని ఎర్రచెరువు శిఖం భూమిలో ఏర్పాటు చేసిన వడ్ల కల్లంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.గురువారం అర్థరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వరదలో కొట్టుకుపోయి రైతులకు తీవ్ర నష్టం మిగిల్చిన విషయం విధితమే.అయితే ఆ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన తీరు పట్ల అంతటా విమర్శలు వినిపిస్తుండగా ప్రతిపక్ష పార్టీల నేతలు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తూ మహదేవపూర్ పీఏసీఎస్పై ఆరోపణలు చేస్తున్నారు.ఈ క్రమంలో అకాల వర్షం ధాటికి మునుపెన్నడూ లేని విధంగా మహదేవపూర్ కొనుగోలు కేంద్రంలోని 2590 క్వింటాళ్ల ధాన్యం వరద ధాటికి పూర్తిగా కొట్టుకుపోవడంతో సుమారు 50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లుగా సమాచారం.మిగతా తడిసిన ధాన్యంతో కలిపి మొత్తంగా 13వేల క్వింటాళ్ల ధాన్యం తడిసినట్లుగా సమాచారం.దీంతో మహదేవపూర్ గ్రామానికి చెందిన సుమారు 60 మందికి పైగా రైతులు తీవ్రంగా నష్టపోయినట్లుగా తెలుస్తోంది.

**ఎర్ర చెరువే రైతుల కొంపముంచిందా..!**

సాధారణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసేటప్పుడు అనువైన ప్రదేశాన్ని ఎంచుకుని వడ్లను ఆరబోసి ఉంచి కొనుగోలు చేసి తరలిస్తుంటారు.అయితే మహదేవపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం మాత్రం అందుకుభిన్నంగా ఏర్పాటుచేసిన తీరుపై అంతటా విమర్శలు ఎదురవుతున్నాయి.మహదేవపూర్ మొత్తం మీద ఎక్కడా స్థలం లేనట్లుగా ఏకంగా చెరువు శిఖం భూమిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయడానికి గల కారణాలేంటో ఇప్పటికీ అర్థమవ్వని పరిస్థితులు తలెత్తుతున్నాయి. దీంతో వర్షం ధాటికి అటు చెరువు,ఎగువన ఉన్న అటవీ ప్రాంతం నుండి భారీ వరదలు రావడంతోనే కొనుగోలు కేంద్రం ధాన్యానికి నష్టం వాటిల్లింది.అయితే అకాల వర్షాన్ని అంచనా వేయలేమని తెలిసినా సంబంధిత పీఏసీఎస్ పాలకవర్గం,సిబ్బంది అలసత్వం ప్రదర్శించి ఆలస్యం చేశారనే ఆరోపణలు సైతం గుప్పుమంటున్నాయి.కల్లం ఏర్పాటుచేసి 20 రోజులు గడిచినా కేవలం రెండు లోడ్ల ధాన్యం మాత్రమే మిల్లుకు తరలించినట్లుగా తెలుస్తోంది. అంటే మిగతా ధాన్యం ఎంతమేర కొనుగోలు కేంద్రంలోనే నిలిచి ఉందో ఊహించుకోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా గతంలో జిల్లా స్థాయి అధికారులు చెరువులో కొనుగోలు కేంద్రరం ఏర్పాటుచేయొద్దని హెచ్చరించినప్పటికినీ పీఏసీఎస్ పట్టించుకోకపోవడంతోనే ఇంతమేర భారీ నష్టం వాటిల్లినట్లుగా పలువురు చెప్పుకుంటున్నారు.

**పీఏసీఎస్ చైర్మన్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

చెరువులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి రైతు కన్నీటికి కారణమైన మహదేవపూర్ పీఏసీఎస్ ఛైర్మన్,కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ డిమాండ్ చేశాడు.ఈమేరకు స్థానిక వ్యవసాయాధికారి కార్యలయంతో పాటు పోలిస్ స్టేషన్ లో వారిపై ఫిర్యాదు చేశారు.చెరవులో ప్రమాదమని తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతుల నష్టానికి కారకులయ్యారని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.అలాగే నష్టపరిహారం అందించడంతో పాటు తడసిన ధాన్యాన్ని కొనాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్,నాయకులు అడప లక్ష్మీనారాయణ, సాగర్ల రవి, వంశీ, వెంకటేష్, పూర్ణచందర్, రాజులు పాల్గొన్నారు.



# ఎర్లీ బర్డ్ ను సద్వినియోగం చేసుకోండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5 శాతం రిబెట్ వసూళ్లు, హీట్ వేవ్ పై సమీక్ష

అక్షరదర్బార్, వరంగల్: ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడో తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5 శాతం రిబెట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా రూ.25 కోట్ల ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు రూ.170 కోట్ల ఫీజు చెల్లించారని తెలిపారు.



# దేవాదులను పూర్తి చేస్తాం

- రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- దేవన్నపేటలో దేవాదుల పంపు హౌజ్ ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్, పొంగులేటి
- వివిధ అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష



దేవాదుల పంప్ హౌస్ ను పరిశీలిస్తున్న మంత్రులు

అక్షరదర్బార్, హనుమకొండ: దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుంచి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేశారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు.

# సివిల్ సప్లై కమిషనర్ పర్యటన

## - ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



అక్షరదర్బార్, ధర్మసాగర్: పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ శనివారం హనుమకొండ జిల్లాలో పర్యటించారు. ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్, ఉనికిచర్ల, టేకులగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల తీరు, రైతుల కోసం కేంద్రాల వద్ద అధికారులు చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధాన్యం కొనుగోలుపై అధికారులకు తగు సూచనలు చేశారు. కమిషనర్ వెంట పౌరసరఫరాల సంస్థ మార్కెటింగ్ జీఎం భాస్కర్ రావు, పౌరసరఫరాల సంస్థ అధికారి రాఘవేందర్ రావు, హనుమకొండ డీఎస్ఓ కొమురయ్య, సివిల్ సప్లయ్ సంస్థ జిల్లా మేనేజర్ మహేందర్, డీసీఓ సంజీవరెడ్డి ఉన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి

## తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ శ్రీనివాస్ రావు



అక్షర దర్బార్, పరకాల : టీఎన్జీవో భూపాలపల్లి అధ్యక్షులు బి.రవి అధ్యక్షతన ఏప్రిల్ నెలలో పదవీ విరమణ పొందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి తాడిషెట్టి శైలజ భూపాలపల్లి పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నెల వారీ పెన్షన్ తప్ప ఎలాంటి డబ్బులు చెల్లించడం లేదని నూతన ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు దాటినా ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న డబ్బులు కూడా చెల్లించడం లేదని దానివల్ల ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా ఎంతో ఒత్తిడికి గురి అవవుతున్నారని త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తప్పని సరిగా ప్రతి ఉద్యోగి పాల్గొనాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , అదనపు కలెక్టర్ యల్ విజయలక్ష్మి, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావులు శైలజను శాలువా మెమెంటొ తో సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు, కోశాధికారి ఉపెందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, శ్రీరాంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోలా రాజేష్ గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు, భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత రైతులపై మంత్రికి చిత్తశుద్ధి లేదు

- విపత్తుపై పాలకులకు ముందుచూపు కరువైంది
- మాయిశ్చర్ పేరుతో కాంటాలు ఆలస్యం చేసిండ్లు
- ఎకరాలకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, కాటారం:మంథని నియోజకవర్గ ప్రాంత రైతాంగం మంత్రి శ్రీధర్ బాబుకు చిత్తశుద్ధి లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షంతో తడిసిన ధాన్యంను ఆయన పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కష్టాలను ఎదుర్కొంటూ పుట్టెడు పెట్టుబడులతో సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో చేజారి పోతే ఎంత బాధ ఉంటుందో పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఈ సీజన్‌లో అకాల వర్షాలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన పేరుతో పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యం మూలంగానే రైతులకు తీరని నష్టం వాటిల్లిందని, అకాల వర్షానికి పంట నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పదిహేను ఇరువై రోజుల క్రితం కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే మాయిశ్చర్ రాలేదంటూ కాంటాలు పెట్టకపోవడం మూలంగానే ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం జరిగితే అడిషనల్ కలెక్టర్ వచ్చి చూసివెళ్లాడే కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాపుదనపోళ్ల మీటింగ్‌లకు పోయి కాపుదనం కుటుంబంలో పుట్టకపోయినా మీ గురించి ఆలోచన చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఈనాడు రైతులకు కన్నీటి పర్వంతమవుతుంటే పట్టించుకోడా అని ప్రశ్నించారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ అనేక సలహాలు ఇచ్చే మంత్రి ఇక్కడి ప్రజల గురించి ఆలోచన చేయకపోవడం బాధాకరమని, ప్రజలకు ఉపయోగపడని పదవులు ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలుస్తామని, ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915